# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 356 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 10 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## 334 రాజకీయ పార్టీలపై వేటు

న్యూఢిల్లీ ఆగస్టు 9 (నమస్తే ఉదయం)

దేశవ్యాప్తంగా 334 రాజకీయ పార్టీలను రిజిస్టర్ జాబితా నుంచి ఎన్నికల సంఘం (ఈసీ) తొలగిం చింది. 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు 2019 నుంచి ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదని ఈసీ తెలిపింది. ముఖ్యమైన ఈ షరతును నెరవేర్చడంలో విఫలమైనందుకు రిజిస్టర్ అయిన 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు శనివారం పేర్కొంది. కాగా గుర్తింపు లేని ఈ 334 రాజకీయ పార్టీలు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవని ఈసీ తెలిపింది. అయితే జాబితా నుంచి తొలగించిన ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవని పేర్కొంది.

## స్కూల్ విద్యార్థినులతో ప్రధాని రక్షాబంధన్



న్యూఢిల్లీ ఆగస్ట్ 9 (నమస్తే ఉదయం) ప్రధాని నరేంద్రమోదీ రక్షా బంధన్ వేడుకలను విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులతో కలిసి జరుపుకొన్నారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో శనివారం ఉదయం 7 గంటల సమయంలో పలువురు విద్యార్థులు, బ్రహ్మకుమారి సభ్యులు మోదీకి రాఖీ కట్టారు. అనంతరం మోదీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే. అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకొని దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. 'సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ వీరి బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.



## రాష్ట్రానికి ఎనర్జీ రంగంలో మరో గుడ్ న్యూస్

### తెలంగాణలో రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఎన్టీపీసీ గ్రీన్ సిగ్నల్

### నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ భారీ పెట్టుబడులకు సిద్ధం

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్రానికి ఎనర్జీ రంగంలో మరో గుడ్ న్యూస్ అందింది. దేశంలోనే అగ్రగామి విద్యుత్ ఉత్పత్తి సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సిద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో భవిష్యత్ ప్రణాళికలను, పెట్టుబడుల వివరాలను సీఎం ముందు వివరించారు.

**రూ.80,000 కోట్ల పెట్టుబడి..**

కాగా రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్టీపీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు ద్వారా సుమారు 6,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్లాన్ చేస్తున్నారు. ఫ్లోటింగ్ సోలార్ టెక్నాలజీ ద్వారా భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని స్పష్టం చేస్తున్నారు.దీని ద్వారా పర్యావరణ పరిరక్షణ, నీటి ఆవిరి తగ్గింపు, స్థానిక యువతకు ..మిగతా 2లో







## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

### విజయవాడ హైవేపై నిలిచిన వరద నీటితో భారీగా ట్రాఫిక్ జామ్

### ఎల్బీనగర్, ఉప్పల్, హయత్‌నగర్ సహా పలు ప్రాంతాల్లో కుండపోత

### రంగారెడ్డి జిల్లా తొర్రూరులో అత్యధికంగా 116.5 మి.మీ. వర్షపాతం

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం)

భాగ్యనగరాన్ని శనివారం రాత్రి కూడా భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరం అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. పెద్ద అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ మీదుగా నగరంలోకి వచ్చే మార్గాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. శనివారం సాయంత్రం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, నాగోల్, ఉప్పల్, ఎల్బీనగర్, బీఎన్ రెడ్డి నగర్ వంటి శివారు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాదర్‌గుల్‌లో 80 మి.మీ., హయత్‌నగర్‌లో 75 మి.మీ. చొప్పున వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షానికి సైదాబాద్‌లోని రెడ్డి కాలనీ పూర్తిగా నీట మునిగింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు బయటకు రాలేక తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భాగ్యలత వద్ద కూడా రోడ్డుపై నీరు నిలవడంతో వాహనాలు నత్తనడకన కదిలాయి. నగరంలోని సికింద్రాబాద్, తార్నాక, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, గచ్చిబౌలి, మెహిదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కోఠి, అబిడ్స్ సహా దాదాపు అన్ని ప్రధాన ప్రాంతాల్లో వర్షం ప్రభావం చూపింది. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. సమాచారం అందుకున్న అధికారులు, సహాయక చర్యలు చేపట్టి, వరద నీటిని తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు.



## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్స్

### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం.. జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష

హైదరాబాద్ ఆగస్టు 9 (నమస్తే ఉదయం)

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ..మిగతా 2లో



## త్వరలో కొత్త భవన నిర్మాణ నిబంధనలు

### అధ్యయనానికి కన్సల్టెన్సీ నియామకం

హైదరాబాద్ ఆగస్టు 9 (నమస్తే ఉదయం)

రాష్ట్రంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నిర్మాణ కార్యకలాపాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త భవన నిర్మాణ నిబంధనలను రూపొందించేందుకు కసరత్తును ప్రారంభించింది. హెచ్ఎండీఏ కమిషనర్ ఛైర్మన్‌గా ఇప్పటికే ఏర్పాటైన కమిటీ ఓ కన్సల్టెన్సీని సెలక్ట్ చేసింది. మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, కేరళ, ..మిగతా 2లో



సోదరుడికి రాఖీ కడుతున్న సబితా ఇంద్రారెడ్డి



తన తమ్ముడికి స్వీట్ తినిపిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి

## రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### దేశ సరిహద్దుల్లో ఉన్న సైనిక సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు సబితా రెడ్డి

రంగారెడ్డి, ఆగస్టు 9( నమస్తే ఉదయం) సోదరీ సోదరుల అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతికకా రాఖీ పండుగ నిలుస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రక్షాబంధన్ పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు ప్రధానంగా అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్లు, దేశరక్షణలో భాగంగా సరిహద్దుల్లో ఉన్న సైనిక సోదరులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు రక్షాబంధన్ పురస్కరించుకొని తన నివాసములో తన సోదరునికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి కుటుంబ సభ్యులతో కలసి రాఖీ పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమను రాగాలను ఏడాదికి ఏడాది పెంచే ఏకైక పండుగ రాఖీ పండుగని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి అన్నా చెల్లెలు, ప్రతి అక్క తమ్ముడు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండి ప్రతి సంవత్సరం ఇలాగే రాఖీ పండుగ జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు



## సోదరుడు వెంకటేశ్వర రెడ్డికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

**కొత్తకోట, ఆగస్టు 9 (నమస్తే ఉదయం) గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి సోదరుడు మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి కి శనివారం రక్షాబంధన్ సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.**



మంత్రాలయంలో గోశాల నిర్వాహకులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీహరి



ఆవుకు గడ్డి తినిపిస్తున్న మంత్రి శ్రీహరి దంపతులు

## రాష్ట్రంలో ఆధునిక గోశాలలు ఏర్పాటు చేస్తాం

### మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, ఆగస్టు, 09, (నమస్తే ఉదయం):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠ గోశాల మంత్రి వాకిటి శ్రీహరి శనివారం సందర్శించారు. గోశాల శుభ్రత, పశుసంరక్షణపై మఠ గోశాలకు మంత్రి ప్రశంసలు మఠానికి సంబంధించిన గోశాలను తెలంగాణ రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరి నిర్వాణ పట్ల ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గోశాలలో పశువుల సంరక్షణ, శుభ్రత, పశువుల ఆరోగ్యంపై తీసుకుంటున్న జాగ్రత్తలను సమీక్షించి అభినందించారు. గోవులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి ప్రశంసలు తెలియజేశారు.మఠ గోశాల నిర్వహణ పద్ధతులు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇటువంటి ఆధునిక సదుపాయాలుగల గోశాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

# నదులను తలపిస్తున్న గద్వాల రోడ్లు

### భారీ వర్షాలతో అతలాకుతలం
### రోడ్లపై పారుతున్న వర్షపు నీరు
### గద్వాలలో క్లౌడ్ బరస్ట్??

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజామున వరకు భారీ వర్షం కురిసింది. ఏకదాటిగా వాన దంచికొట్టింది. ఉరుములు, మెరుపులు బీభత్సం సృష్టించాయి. భారీ వర్షానికి రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. అనేక కాలనీలు వరద నీటిలో మునిగిపోయాయి. ప్రధానరహదారిలో వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి వర్షం కురియలేదు. శనివారం సాయంత్రం నుంచి మళ్లీ వర్షం భీభత్సంతో పట్టణ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యిపోయారు. ఈ వర్షాలు మరో రెండు రోజులు ఇలాగే కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ యంత్రాంగం సూచించింది.



**గద్వాలలో క్లౌడ్ బరస్ట్??**

గద్వాల జిల్లాలోసడన్ క్లౌడ్ బరస్ట్ తో కుండపోత వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేసాయి. అయితే ఈ అతిభారీ వర్షాలకు కారణం క్యుములోనింబస్ మేఘాలు అంటున్నారు వాతావరణశాఖ అధికారులు. అసలేంటీ ఈ క్యుములోనింబస్ మేఘాలు అంటే... అతిపెద్ద, గుండ్రని మేఘాలు, అత్యంత ఎత్తులో ఏర్పడతాయి. ఈ మేఘాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన అతి భారీ వర్షాలను మోసుకువస్తాయి.కొన్నిసార్లు వండగండ్లు కూడా పడే అవకాశం ఉంటుంది. ఈ మేఘాలు ఏర్పడటానికి ప్రధాన కారణాలు ఏమిటంటే... వాతారవరణంలో ఎక్కువ వేడి, తేమ ఉడటం. భూమి ఉపరితలంపై సౌరవికిరణం వల్ల వేడెక్కిన గాలి, తేమను గ్రహించి పైకి లేస్తుంది. ఈ గాలి చల్లబడి ఆవిరిగా మారి, అత్యంత ఎత్తులో పెద్ద మేఘాలను ఏర్పరుస్తుంది. ఈ మేఘాలు ట్రోపోస్ఫియర్ పొరలో 12-18 కి.మీ. ఎత్తు వరకు కూడా విస్తరించడం వల్ల వీటిని 'వజ్ర మేఘాలు' అని కూడా పిలుస్తారు. కాగా వాతారవరణంలో ఉష్ణోగ్రతల్లో ఎంత ఎక్కువ తేడాలు ఉంటే అంత త్వరగా ఈ మేఘాలు ఏర్పడతాయి. బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుండి వచ్చే తేమతో కూడిన గాలి కూడా ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుంది.అలాగే ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగా తెలంగాణలోకి ప్రవేశించాయి. పూర్తి వేసవికాలం ముగియకముందే వర్షాలు పడ్డాయి. దీనివల్ల తేమతో కూడిన గాలి అధికంగా లభించి భారీగా క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి క్లౌడ్ బరస్ట్ కి కారణం అయింది.

## సోదర-సోదరీమణుల బంధం అమూల్యం : మంత్రి వాకిటి

మక్తల్, ఆగస్టు,09, (నమస్తే ఉదయం): రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర-సోదరీమణుల అనురాగ బంధాన్ని ప్రతిబింబించే విధంగా,మహిళలు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సోదరీమణులు చిన్ననాటి నుంచీ చూపిన ప్రేమ,ఆప్యాయతలు ప్రోత్సాహం తన వ్యక్తిగత ఎదుగుదలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.సోదర-సోదరీమణుల బంధం సమాజంలో స్నేహం,అనురాగం,పరస్పర గౌరవాన్ని పెంపొందించే



అమూల్యమైన సంప్రదాయమన అన్నారు.మంత్రి సోదరీమణులందరికీ రాఖీ పండుగ శు



భాకాంక్షలు,తెలియజేస్తూ,ఈ బంధం ఎల్లప్పుడూ అటుటి నిలిచి మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

### ఫోన్ ట్యాపింగ్‌తో వందల కోట్లు దోచుకున్నారు
### కేటీఆర్ హెచ్చరికలకు బండి సంజయ్ కౌంటర్

హైదరాబాద్ ఆగస్టు 9(నమస్తే ఉదయం)



ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చెప్పిన. సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా ఆమెకు లీగల్ నోటీసులిస్తారా రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా అసలు నోటీ సులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు. నోటీసులిస్తే ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు.ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర□త్వం లేదని విమర్శించారు.

## రాష్ట్రానికి ఎనర్జీ రంగంలో మరో గుడ్ న్యూస్

**మొదటి పేజీ తరువాయి...**

ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెబుతున్నారు. పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ప్రాజెక్టులకు అనువైన వనరులని, వాటి వినియోగం ద్వారా రాష్ట్ర శక్తి ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తెలంగాణలో విద్యుత్ అవసరాల ఎక్కువ భాగం థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా తీరుతోంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల రూపంలో ఈ పెట్టుబడులు రాష్ట్రానికి కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, అవసరమైన అనుమతులు, వనరులు, మరియు మౌలిక సదుపాయాలు అందించడంలో ఎటువంటి వెనుకంజ ఉండదని సీఎం హామీ ఇచ్చారు.

## త్వరలో కొత్త భవన నిర్మాణ నిబంధనలు

**మొదటి పేజీ తరువాయి...**

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతోపాటు సింగపూర్, జర్మనీ లాంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయించాలని ఆదేశాలిచ్చింది. అక్కడి భవన నిబంధనలను పరిశీలించి మూడు నెలల్లో ప్రభుత్వానికి కన్సల్టెన్సీ రిపోర్ట్‌ను ఇవ్వనుంది.ప్రస్తుతం 2012లో జారీ చేసిన జీ.వో.168 ఉత్తర్వులోని రూల్స్ అమల్లో ఉన్నాయి. వాటికి కాలానుగుణంగా ప్రభుత్వాలు పలు సవరణలు చేశాయి.

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్స్


**మొదటి పేజీ తరువాయి...**

ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు.

## అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి

**బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**





మక్తల్, ఆగస్టు,09, (నమస్తే ఉదయం):రాఖీ పౌర్ణమి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ నీకు నేను రక్ష...నాకు నీవు రక్ష అంటూ అన్యోన్యంగా సంస్కృతి సంప్రదాయాల మేలవింపుగా జరుపుకునే పండుగలలో రాఖీ పౌర్ణమి ఒకటి అందుకే రాఖీ పౌర్ణమి సందర్శంగా ఈ అన్నాచెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ,రాష్ట్రంలోని అక్కా చెల్లెళ్లు, అన్నాదమ్ముల్లందరికీ,రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## భారీ వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి

రంగారెడ్డి ఆగస్టు 9 ( నమస్తే ఉదయం) గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు గత రెండు రోజులుగా కాస్త తెరి పిన ఈ రాత్రి భారీ వర్షం కురవడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. శనివారం రాత్రి భారీ వర్షం అకస్మాత్తుగా కురుస్తుండడంతో లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. మరోవైపు హిమాయత్ సాగర్ పూర్తిగా నిండడం తో ఇప్పటికే నాలుగు గేట్ల ద్వారా వరద నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నారని, ఇదే విధంగా వర్షం పడితే మరో రెండు మూడు గేట్లు ఎత్తే అవకాశ ఉందని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతే ఈ రాత్రికి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. మరోవైపు రాఖీ పండుగలు పురస్కరించుకొని వివిధ ప్రాంతాలకు వెళ్ళిన నియోజకవర్గ ప్రజలు ఎక్కడికక్కడే సురక్షితంగా తమ తమ బంధువుల ఇళ్లలో ఉండాలని కోరారు. తమకున్న సమాచారం ప్రకారం రాజేంద్రనగర్లో అత్యధికంగా వర్షపాతం నమోదయిందని నియోజకవర్గ పరిధిలోని రహదారులన్నీ వరద నీటితో నిండిపోయాయని, మరోవైపు లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి వరద నీరు చేరినట్లు సమాచారం ఉందని, సంబంధిత అధికారులు, మాన్సూన్ సిబ్బంది, విపత్కర సిబ్బంది రాజేంద్రనగర్ నియోజకవర్గం లో



బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి

సహాయక చర్యలు చేపట్టాలని కార్తీక్ రెడ్డి కోరారు. మరో 24 గంటలు ఇదేవిధంగా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, మరోవైపు రాష్ట్రంలో ఆ రేంజ్ అలర్ట్ చేయడం జరిగిందని ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావద్దని కోరారు. ప్రధానంగా వృద్ధులు, చిన్నపిల్లలను ఇళ్ల నుంచి బయటకు రాకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షం వలన ప్రమాద స్థాయి వాతావరణం ఏర్పడితే సంబంధిత అధికారులకు అదేవిధంగా తనతోపాటు స్థానికంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సమాచారం అందించాలని కోరారు.

## జిల్లాలో 39.4 మి.మీ వర్షపాతం నమోదు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో ఎండిపోతున్న వేరుశనగ, కంది, ఆముదం, పత్తి,పప్పు శనగ పంటలకు ఎంతో మేలు కలిగిందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్ ,జూలై నెలల్లో వేసవిని తలపిస్తూ ఎండలు ఉండగా మలమల మాడిపోయిన పైర్లను కాపాడుకునేందుకు రైతులు నానా అగచాట్లు పడ్డారు. రెండు నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వరుణ దేవుడు కరుణించాడు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. దాదాపు 6 మండలాల్లో భారీ వర్షపాతం నమోదు కాగ మిగతా మండలాలో మోస్తారు వర్షపాతం నమోదైంది. గడిచిన 24 గంటలలో జిల్లా వ్యాప్తంగా 39.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గడిచిన 24గంటలలో జిల్లాలో కురిసిన వర్షపాత నమోదు వివరాలిలా ఉన్నాయి. అత్యధికంగా ఇటిక్యాల మండలంలో 67.2 మిల్లీమీటర్లు నమోదు కాగ, అత్యల్పంగా ధరూర్ మండలంలో 16.2 వర్షపాతం నమోదయింది. కేటిదొడ్డి 22.8, గద్వాల 57.4, మల్దకల్ 34.8, గట్టు 51.6, అయిజ 65.4, వడ్డేపల్లి 32.0, రాజోలి 22.4, మానవపాడు 43.2, ఉండవెల్లి 41.8, అలంపూర్ 18.4 మి.మీ నమోదైంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉన్నతాధికారులు సూచించారు.


జర్నలిస్టు యు శ్రీకాంత్ కు కడప జిల్లా పులివెందుల నుంచి వచ్చి రాఖీ కడుతున్న వర్షిత రెడ్డి


రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు రాఖీ కడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు రాఖీ కడుతున్న మహిళా నాయకురాలు లక్ష్మీ రాజ్


శాసన మండలి మాజీ ఛైర్మన్ కె స్వామీ గౌడ్‌కు రాఖీ కడుతున్న లక్ష్మీ రాజ్



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి రాఖీలు కడుతున్న మహిళా నాయకురాలు


బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ కు రాఖీలు కడుతున్న మహిళా నాయకురాళ్లు వీణా సేవక్, గడీల పద్మావతి లు






అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు కు రాఖీ కడుతున్న స్థానిక మహిళలు, మహిళా కానిస్టేబుల్ లు

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా రక్షా బంధన్

బుద్వేల్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం): సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగ ను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శనివారం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో తమ సోదరీమణులు సోదరులకు రాఖీ లు కట్టి, మిఠాయిలు తినిపించి అప్యాయతను చాటుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు వై.శ్రీధర్, శీలం తిరుపతిరెడ్డిలకు మహిళా నాయకులు, కార్యకర్తలు రాఖీలు కట్టారు. సోదరులకు సోదరీ మణులు రాఖీలు కట్టడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చి మరీ కట్టారు. అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు కు స్థానిక మహిళలు, మహిళా కానిస్టేబుళ్లు రాఖీలు కట్టారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సదాలక్ష్మి రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు.


బీజేపీ నాయకులు శీలం తిరుపతి రెడ్డి కి రాఖీ కడుతున్న సోదరీ


సోదరునికి రాఖీ కడుతున్న సోదరీ


హైదర్ గూడ కు చెందిన గంగిడి సాయియిక్ రెడ్డి, రిత్విక్ రెడ్డి లకు రాఖీ కడుతున్న సోదరీ శృతి



సోదరుడు నాని కి రాఖీలు సోదరీ మణులు, వారి కుటుంబ సభ్యులు


రాఖీలతో సంతోషంగా ఉన్న పాత్రికేయులు కోరని మహేష్ కుమారులు, కుమార్తె తో పాటు సోదరుని పిల్లలు


రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా డాక్టర్ సాయి చరణ్ రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి డాక్టర్ అఖిల


పి రవీందర్ ను సన్మానిస్తున్న నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు

## రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా పి.రవీందర్

బుద్వేల్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా పి.రవీందర్(చిన్న) ఏకగ్రీవంగా నియమితులైనారు. శుక్రవారం సాయంత్రం రాజేంద్రనగర్ లోని నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో అధ్యక్షులు వేముల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటేశ్ బస్తీ పెద్దలు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి.శ్రీరాములు, ఎస్.జగదీశ్వర్, బి.పద్మారావు, ఎం.ఎ నయీమ్, పి. ఈశ్వర్, పి.కిష్టయ్య, యూత్ క్లబ్ గణేశ్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు ఈ. శ్రీకాంత్, క్లబ్ ప్రతినిధులు ఎస్. గంగాధర్, ఎం శ్రీనివాస్, పి.జంగయ్య ల సమక్షంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా డి.నర్సింహ్మారాజు నియమితులైనారు. ఉ పాధ్యక్షులుగా వి.మహేశ్, ఎం.శ్రీకాంత్, కోశాధికారిగా బి.రవి కిరణ్, ఉప కోశాధికారిగా ఎం.విజేష్, సంయుక్త కార్యదర్శులుగా వి.లక్ష్మణ్ దాస్, ఎం.కార్తీక్, సాంస్కృతిక కార్యదర్శులుగా ఎస్ శ్రావణ్, టి.సుశీల్ కుమార్. కార్యనిర్వాహక కార్యదర్శులుగా సాయి సుదీప్, జి.రాకేశ్, ఎం.సురేందర్(చింటు), భజన ఇంచార్జీగా బి.రాజేందర్ నియమితులైనారు.


శ్రీ శివ సాయి కాలనిలో సమావేశమైన కాలనీ సభ్యులు

## బుద్వేల్ శ్రీ శివసాయ కాలనీ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడుగా అర్జున్

### కమిటీ లో ముస్లీం సోదరులు

బుద్వేల్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం): బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడుగా అర్జున్ నియమితులైనారు. శుక్రవారం సాయంత్రం నూతన కమిటీని ఎంపిక చేశారు. శివసాయి కాలనీలో హిందు ముస్లీంలు కలసి వినాయక నవరాత్రి ఉ త్సవాలను నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుంది. ఇక్కడ ముస్లీం సోదరులు సైతం కమిటీ లో ఉండి సహకరిస్తారు. ప్రధాన కార్యదర్శిగా సి.ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులుగా కిషన్ సింగ్, రవి, షాబుద్దీన్, యాదగిరి గౌడ్, కోశాధికారిగా ఎల్ నరేష్ గౌడ్, కార్యనిర్వాహకులుగా అన్వర్ బాషా, నాగన్న, గౌతమ్. నందు, ఆభి, శశాంక్, సౌరీష్. స్రుజన్, ఆనంద్ బగాడియా, అరవింద్ రెడ్డి, బి.తరుణ్, హార్దిక్ లు నియమితులైనారు.


వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సీ పీ ఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, కన్యగారి నరసింహా రెడ్డి తదితరులు

## ఈ నెల 19 నుంచి నాలుగు రోజుల పాటు సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలు

బుద్వేల్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం) : ఆగస్టు 19 నుంచి నాలుగు రోజుల పాటు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో జరుగనున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డిలు అన్నారు. పార్టీ రాష్ట్ర 4వ మహా సభల వాల్పోస్టర్లను శనివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం లో పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ సభలలో ప్రజా సమస్యలు, రాజకీయ సమస్యలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిసులను మొత్తం తుద ముట్టించడానికి కుట్ర చేస్తుందన్నారు. 2026 మార్చి నాటికి మావోయిస్తులు లేని భారతదేశాన్ని చూస్తారని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం బాధాకరమన్నారు. కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడు ఎవరి తరం కాదని, అది ఒక సైద్ధాంతిక సిద్ధాంతమన్నారు. కమ్యూనిజం ప్రజల కష్టాల్లోనుంచి పుట్టిందని దాన్ని లేకుండ చేయడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ తో సాధ్యంకాదన్నారు. కార్యక్రమంలో ఎంఎ రియాజ్, జే ఆనంద్ గౌడ్, జె. విజయానంద్ గౌడ్ ఎండీ షఫీ, పాండు, కన్యగారి లక్ష్మీ, రేష్మ అబిబా, సయ్యద్ ఖాజ, సాబీర్, క్రిష్ణ, నాగర్జున చారి, రాంచంద్రయ్య, బండి నర్సింహ్మా, ఖలీల్, హుస్సేన్, మధు, ఎల్లయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు

## మా కాలనీలో సమస్యలను పరిష్కరించండి

బుద్వేల్, ఆగస్టు 9 (నమస్తే ఉదయం):లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ మల్లన్న దేవాలయం పరిసరాలలో నివాసం ఉంటున్న తమకు రోడ్లు సరిగ్గా లేక, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉం డటం, వీధి దీపాలు వెలుగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. శనివారం లక్ష్మీగూడ హౌసిం గ్ బోర్డు కాలనీకి చెందిన పులువురు కార్పొరేటర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. కరెంటు స్త ంభాలు ఉన్నాయని, వాటికి వైర్ లాగలేదన్నారు. దీంతో రాత్రి వేళలలో చీకటి గా ఉంటుందని వా పోయారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీ లో దుర్గంధం నెలకొందన్నారు. రోడ్లు సరిగ్గా లేవని వాటిని ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అధికారులతో మాట్లాడి త్వరలో పనులు జరిగేలా చూస్తానన్నారు.

# వర్షపు నీటిని భూమిలో ఇంకిద్దాం

**భూగర్భజలాలను పెంపొందిద్దాం.!**

**ఇక ప్రజా స్థలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలకు చర్యలు..**

**వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం..**

**జీఐఎస్ అనుసంధానంతో డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షణ..**

**వచ్చే వారంలో ప్రారంభం కానున్న 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ..**

**జలమండలి ఇంకుడు గుంతల జలయజ్ఞం-2025**

హైదరాబాద్,ఆగస్టు09(నమస్తే ఉదయం)మహా హైదరాబాద్‌లో 'వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేద్దాం..భూగర్భజలాలను పెంపొందిద్దాం' అనే నినాదంతో 'ఇంకుడు గుంతల జలయజ్ఞం-2025'కు జలమండలి సిద్ధమైంది.ఇప్పటికే అమలు చేస్తున్న 90 రోజుల ఇంటింటా ఇంకుడు గుంత' కార్యక్రమంలో భాగంగా 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది.నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతున్నా..పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస,వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు,బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి.ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోంది.నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధి చేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా..నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగా కలిసి పోతుండడాన్ని జలమండలి త్రీవంగా పరిగణించింది.భూగర్భ జలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుందని జలమండలి భావిస్తోంది.నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసేందుకు భూగర్భజలాల పెంపు లక్ష్యంగా వచ్చే వారం నుంచి సెప్టెంబర్ 30 వరకు నాలుగు రకాల 'గ్రౌండ్‌వాటర్ రిచార్జ్' ప్రణాళిక అమలుకు సిద్ధమైంది.ఇప్పటికే జలమండలి ఎండీ.అశోక్ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా డివిజన్ జీఎం నుంచి మేనేజర్ల వరకు జారీ క్షేత్ర స్థాయిలో రంగంలోకి దిగేవిధంగా ఆదేశాలు జారీ చేశారు.రోజువారిగా ఇంకుడు గుంతల పురోగతిని జీఓఎస్ ట్యాంగింగ్ ద్వారా మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే విధంగా



చర్యలకు ఉపక్రమించారు.

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత..**

వర్షపు నీటి సంరక్షణలో భాగంగా 300 చదరపు మీటర్ల గల ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ప్రాంగణంలో ఇంకుడుగుంత తప్పని సరి చేస్తూ జలమండలి చర్యలు చేపట్టింది.పాత,కొత్త నివాస,వాణిజ్య సముదాయాలపై దృష్టి సారించింది.నల్లా కనెక్షన్ క్యాన్ నెంబర్ ఆధారంగా సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా20 కంటే ఎక్కువ ట్యాంకర్లను బుక్ చేసుకునే ప్రాంగణాలను గుర్తించింది.ఇప్పటికే సుమారు 42,784 క్యాన్ నెంబర్లను గుర్తించి 40,209 నివాససముదాయలపై సర్వే నిర్వహించగా,కేవలం 22,825 నివాసాల్లోనే ఇంకుడు గంతలు ఉన్నట్లు,17,384 నివాసాల్లో ఇంకుడు గుంతలు లేనట్లు బహిర్గతమైంది.దీంతో ఇప్పటివరకు16,196 గృహాలకు నోటీసులు చేసి ఇంకుండు గుంత తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టింది.ప్రాంగణంలో కాలానుగుణంగా ఒకే ఒక బోర్ బావి పనిచేస్తుంటే ఇంజెక్షన్ బావి కోసం 60 మీటర్లు లేదా 200 లోతు వరకు భూమి మట్టానికి దిగువన డ్రిల్లింగ్‌కి కొత్త బోర్ బావి ఏర్పాటు చేసుకునే విధంగా సిఫార్సు చేయాలని నిర్ణయించింది.

**ప్రజా స్థలాల్లో ఇంకుడుగుంత..**

భూగర్భజలాల పెంపు కోసం ప్రజా స్థలాలో ఇంకుడు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ప్రజా స్థలాలు,కాలనీలు,ప్రభుత్వ సముదాయాలు,విద్యా సంస్థలు,రోడ్డు పక్కన గల నివాస,వాణిజ్య సముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్ధమైంది.ఇప్పటికే జలమండలి బృందాలు ఎన్జీవోల సహకారంతో సర్వే ద్వారా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని ప్రాంతాలు గురిస్తోంది.ఇందు కోసం డివిజన్‌కు

నిర్ధేశించిన సంఖ్యను నిర్ధారించి మొత్తం సుమారు 16 వేల వరకు ప్రజా ఇంకుడు గుంతలా ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని పెట్టుకుంది.

**హార్వెస్టింగ్ పిట్స్‌గా హ్యాండ్ పంప్స్..**

నిరుపయోగంలో ఉన్న బోరు బావులను హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చాలని నిర్ణయించింది.ఇప్పటికే సుమారు 3,222 బోర్ వెల్స్‌లను జలమండలి గుర్తించింది.అందులో పవర్ బోర్‌వెల్స్ 1,045 ఉండగా,వాటిలో కోర్ సిటీ పరిధిలో 246,శివారు పరిధిలో 7,99 బోర్లు ఉన్నట్లు గుర్తించింది.హ్యాండ్ బోర్‌వెల్స్ 2,177 ఉండగా వాటిలో కోర్‌సిటీలో 1,665,శివార్లలో 1,557 బోర్లు ఉన్నాయి.మరిన్ని గుర్తింపు కోసం చర్యలు చేపట్టింది.

**కమ్యూనిటీ ఇంకుడు గుంత..**

అవుటర్ రింగ్ రోడ్ పరిధిలోని గెటెడ్ కమ్యూనిటీలు,బహు అంతస్తుల భవన సముదాయాల్లో 'కమ్యూనిటీ ఇంకుడు గంత' ఏర్పాటు చేసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేయనుంది.ఓఆర్ఆర్ లోపల,అవతల గెటెడ్ కమ్యూనిటీలు,బహుళ అపార్ట్ మెంట్లను గుర్తించారు. అయా నివాస సముదాయలకు ఇంకుడు గుంతల ప్రాధాన్యం,వాటి నిర్మాణ ఆవశ్యకతలపై అవగాహన కల్పిస్తారు.

**డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షణ..**

ప్రజా బహిరంగ స్థలాల్లో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను జీఐఎస్ మ్యాపింగ్‌తో డ్యాష్ బోర్డు ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించింది.ఇప్పటికే గుర్తించిన 'ప్రజా ఇంకుడు గుంత'ల ప్రాంతాలను జీయో ట్యాగ్ చేస్తారు.నిర్మాణం ముందు,నిర్మాణం తరువాత తీసిన ఫోటోలను అప్లోడ్ చేసే వీలుగా ఐటీ విభాగం ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పన చేస్తోంది.ప్రజా ఇంకుడుగుంతల నిర్మాణం పురోగతిని తెలుసుకునే విధంగా మొబైల్ యాప్ అనుసంధానంతో ప్రత్యేకమైన డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసి పర్యవేక్షించనుంది

**ఇంకుడు గుంతల జలయజ్ఞంలో భాగస్వామ్యం అవసరం:అశోక్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్,జలమండలి**

భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతల జలయజ్ఞం-2025లో ప్రతి నివాస సముదాయలు తమ కర్తవ్యంగా భావించి భాగస్వామ్యం అవసరం.నగరంలో నెలను కాంక్రీట్ కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలో ఇంకే పరిస్థితి కనిపించడం లేదు.భూగర్భ జలాలు దిగవకు పడిపోయి పైకి చుక్క నీరు రావడం లేదు.వర్షపు నీటి సంరక్షణతోనే భూగర్భజలాలు పెంచవచ్చు.వృధాగా పోతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చెయ్యాలి.ప్రతి ఇంటింటా ఇంకుడు గుంతలు తప్పని సరి.దీంతో భూగర్భజలాలు పెరుగుతాయి.నిత్యావసర నీటి ఎద్దడి సమస్య తగ్గుతుంది.

# ఆర్యవైశ్య మహాసభ మహిళ విభాగం వనపర్ జిల్లా అధ్యక్షురాలిగా భీమ ప్రసన్న లక్ష్మీ



భీమ ప్రసన్న లక్ష్మీ



నియామక పత్రం అందుకుంటున్న భీమ ప్రసన్న లక్ష్మీ

పెబ్బేర్, ఆగస్టు 9(నమస్తే ఉదయం) ఆర్యవైశ్య మహాసభ మహిళ విభాగం వనపర్తి జిల్లా అధ్యక్షురాలిగా భీమ ప్రసన్న లక్ష్మీ ఎన్నికయ్యారు. శనివారం పెబ్బేరు మండల కేంద్రంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన మహిళా విభాగం కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలిగా కొత్తకోట పట్టణానికి చెందిన భీమ ప్రసన్నలక్ష్మీ బంగారయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండూరు మంజుల, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు భీమ ప్రభాకర్ , కొత్తకోట పట్టణ సంఘం అధ్యక్షులు భీమ చంద్రకాంత్ సూచన మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమ ప్రసన్నలక్ష్మీ పదవీ కాలం రెండేళ్లు 2025 నుండి 2027 వరకు ఉంటారు. వనపర్తి జిల్లా ఉ పాధ్యక్షులుగా భీమ బాలకృష్ణ ని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భీమ ప్రసన్న లక్ష్మీ ని జిల్లా ప్రముఖులు మారం బాలీశ్వరయ్య , పూరి బాలరాజు , ఈనాడు రమేష్ , సంబు జయప్రకాష్ , శ్రీనివాసులు , నాగరాజు , విజయ్ , చవ్వ శ్రీనివాసులు , వెంకటరమణ , భీమ విజయలక్ష్మీ , భీమ రాధిక , జయలక్ష్మీ , భారతి , శాంత , నాగజ్యోతి , శ్యామల , విజయమ్మ , స్వర్ణలత తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర

**డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే జిఎంఆర్**




మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే జిఎంఆర్

మహబూబ్ నగర్, ఆగస్టు 9(నమస్తే ఉదయం)దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం క్విట్ ఇండియా డే పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... స్వాతంత్రానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉప్పుసత్యాగ్రహం, నిరాహార దీక్షలు, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పెద్ద పెద్ద ఉద్యమాల ద్వారా బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టేందుకు మహాత్మా గాంధీ తో కలిసి పండిత్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి ఎంతో మంది మహానేతలు చేసిన విరోచిత పోరాటమే క్విట్ ఇండియా ఉద్యమం అన్నారు.తదనంతరం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని యువజన కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సామాజిక వేత్త సుదర్శన్ రెడ్డి కి రాఖీలు కడుతున్న సోదరీ



సోదరులకు రాఖీలు కడుతున్న సోదరీ





# సామాజికవేత్త ఇంట్లో రాఖీ సందడి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9(నమస్తే ఉదయం) సోదర భావానికి ప్రతీ క రక్షాబంధన్ అని ప్రముఖ సామాజికవేత్త చుక్క సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఆయన నివాసంలో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త చుక్క సుదర్శన్ రెడ్డి కి తన సోదరీమణులు బండి సుజాత, సుశీలమ్మలు రాఖీలు కట్టి స్వీట్లు అందజేసి వారి నుంచి దీవెనలు అందుకున్నారు. అలాగే చుక్క అశ్విని, బీంపురం సోని లు తన సోదరులు బొరుసు గోవర్ధన్‌రెడ్డి, బొరుసు అఖిల్‌రెడ్డి లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చుక్క లక్ష్మీప్రణీత, భీంపురం నిహారికలు తన తమ్ముళ్లు చుక్క వైష్ణవ్ తేజ్ , భీంపురం నైతిక్, నిహాల్ లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా జరిగిన ఆదిదంపతుల కళ్యాణం

కొత్తకోట, ఆగస్టు 9(నమస్తే ఉదయం)కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదిదంపతులైన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో కళ్యాణం తిలకించి స్వామి అమ్మవార్లకు స్వయంగా ముత్యాల తలంబ్రాలు వేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.



# భక్తీ శ్రద్ధలతో స్వామి వారి పల్లకీ సేవ

కేటిదొడ్డి, ఆగస్టు9( నమస్తే ఉదయం)మండల పరిధిలోని వెంకటాపురం శ్రీపాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శ్రీపాండురంగ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం పురస్కరించుకుని మూడవ శనివారం నాడు శ్రీ పాదురంగ నామస్మరణతో భక్తుల భజన కార్యక్రమాలతో శ్రీపాండురంగ స్వామి వారిని పల్లకీలో ఊరేగింపుగా రాయచూరు జిల్లాలోని కృష్ణా నది వద్దకు తీసుకువెళ్లారు. కృష్ణానదిలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అక్కడ పల్లకిలో స్వామి వారిని నదిలో తిప్పుతూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకిలో స్వామి వారిని వెంకటాపురంలోని శ్రీపాగుంటా లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయానికి చేర్చారు.

అనంతరం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఇది శ్రావణమాసంలో కృష్ణా నది ప్రాముఖ్యతను, భక్తుల భక్తిని చాటిచెప్పే ఒక ముఖ్యమైన కార్యక్రమం అని,

ఈ కార్యక్రమం, నదికి, భగవంతునికి మధ్య ఉన్న సంబంధాన్ని, భక్తుల భక్తిని తెలియజేస్తుందని అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# మట్టి ఇల్లు కూలి ఇద్దరికీ గాయాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 (నమస్తే ఉదయం) శుక్రవారం రాత్రి గద్వాల పట్టణంలో కురిసిన భారీ వర్షానికి వేదనగర్ లో ఓ మట్టి ఇల్లు కూలి పోయింది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి గద్వాల పట్టణంలోని వేదానగర్ లో దోత్రే వినోద్ కుటుంబం ఇంట్లో నిద్రిస్తుండగా భారీ వర్షానికి మట్టి ఇల్లు కూలిపోయింది. ఈ ఘటనలో పల్లవి ,పావని లకు స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. దోత్రే వినోద్ కిరాయి ఇంటిలో నివాసం ఉంటూ కాలం వెళ్ళదీస్తున్నాడు. ప్రభుత్వ ప్రకారం గా ఆర్థిక సాయం అందించగలరని వారు కోరుతున్నారు.



విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వహయంలో వీరికి లక్కి డిప్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఎంపికైన ఇప్పటికి పాలకులు వారికి ఇల్లు కేటాయించకపోవడంతో నిరుపేదలు చాలా ఇబ్బంది పడుతూ బాడుగ ఇంట్లో నివసిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి వీరికి ఇల్లు మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు అక్కల రమాసాయి బాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎగ్బోటి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, యువమోర్చా నాయకులు శ్యామసుందర్, పాండు, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు







రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (నమస్తే ఉదయం): రంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో రాఖీ పౌర్ణమి పండగ ఉత్సవాలను వాడవాడలలో కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో నిర్వహించుకునే రాఖీ పండుగను సోదరీ, సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు. శ్రావణ శుక్రవారం రోజున అనేక దేవాలయాల వద్ద మహిళలు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక శనివారం రోజు రాఖీ పండుగ సందర్భంగా అక్కా చెల్లెలు, అన్నదమ్ములకు స్నేహితులకు రాఖీ బంధనం చేయడానికి తమ సొంత గ్రామాలకు తరలిరావడంతో గ్రామాల్లో ఆ కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్ నగర్, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గం లోని పట్టణాలు గ్రామాల్లో రాఖీ పండుగను సోదరి, సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకని సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి అంతా మంచి జరగాలని భగవంతుని కోరుకుంటున్నారు. అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండుగనే కావడంతో ఈ పండుగకు తప్పనిసరిగా అక్కా చెల్లెలు తమ అన్నా తమ్ముళ్లను కలిసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించడం వంటి కార్యక్రమాలు మన తెలంగాణ ప్రాంతంలో ఆనవాయితీగా నాటి నుంచి నేటి వరకు కొనసాగుతున్న సంగతి మన అందరికి తెలిసిందే. నాటికి నేటికి రక్షాబంధన్ కార్యక్రమాలు మరింత ఖరీదుగా మారుతున్నాయి. కొంతమంది వెండితో మరికొంతమంది బంగారంతో తయారు చేయించిన రాఖీలను తమ సోదరులకు కట్టడము తో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యుడు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ తో పాటు వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ నివాసాల్లో రక్షాబంధన్ కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

# నూలు పుట్టిన రోజుగా రాఖీ పండుగ





### ఘనంగా గాయత్రి హెూమాలు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9( నమస్తే ఉదయం) రాఖీ పండుగంటే సాధారణంగా తమ సోదరులకు సోదరీమణులకు రాఖీలు కట్టి వేడుక చేసుకుంటారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గాయత్రీ హెూమాలు ఘనంగా నిర్వహించారు. కానీ పద్మశాలీలు వినూత్నంగా రాఖీ పండుగను నూలు పుట్టినరోజుగా జరుపుకున్నారు. పురాణాల్లో ఈ రోజున నూలు పుట్టిందని, నూలుతో తయారుచేసిన కంకణం కట్టుకొని చేపట్టే ప్రతి కార్యంలో అన్ని శుభాలు జరుగుతాయని పద్మశాలీల నమ్మకమని తెలిపారు. మార్కెట్లో ఎన్ని రకాల రాఖీలు వచ్చినా పద్మశాలీలు మాత్రం నూలుతో తయారు చేసిన కంకణాన్ని చేతికి కట్టుకోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, దంపతులు మహిళలు పాల్గొన్నారు.

# సాధనతోనే చక్కని పాట

### - కళా సరస్వతి ముంగిట గీత మాలికలు.
### - శ్రీ సరస్వతి కళా పీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం.
### - ప్రికాస ఆడిటోరియంలో అతిధుల అభినందనల వెల్లువ






రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 (నమస్తే ఉదయం) సాధన ద్వారానే చక్కని పాటలు ఆవిష్కరిస్తాయని సీనియర్ అడ్వకేట్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొమ్మినేని భావా నారాయణ అన్నారు. హైదరాబాదులోని కూకట్ పల్లిలో గల వికాస ఆడిటోరియంలో అతిధుల అభినందనల వెల్లువ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయకులు తమ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొమ్మినేని భావనారాయణ, జూనియర్ ఘంటసాల బాల కామేశ్వరరావు, రోజా వేణుగోపాల్, మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... యూట్యూబ్ ద్వారా ఇప్పటికీ చాలా మంది పాత పాటలను వీక్షిస్తూ మధురానందాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అలనాటి పాటలను పాడి అలరించాలంటే కఠినమైన సాధన ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు . మంచి పాటలు ఎన్నో మన తెలుగు భాషలో ఉన్నాయని, వాటికి చెడ్డపేరు తేకుండా చూడాలని సూచించారు. వర్ధమాన గాయకులు ముందు ఆ పాటల మీద మక్కువ పెంచుకొని ఆసక్తిని ఏర్పరచుకోవాలన్నారు. పాటను ఇష్టంగా పాడినప్పుడే అది ఎదుటివారిని అలరిస్తుందని పేర్కొన్నారు. సంగీతం నేర్చుకోవడం ద్వారా పాటను తప్పులు లేకుండా పాడగలమని అభిప్రాయపడ్డారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములము అయినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి పాడే అవకాశం కల్పించి మధురమైన పాటలను జనాల్లోకి తీసుకువెళ్లడం, గాయకులను కూడా భవిష్యత్తు వైపు నడిపించడం తమకు ఎంతగానో సంతృప్తినిస్తుందని అన్నారు. తమ వద్ద పాటలు పాడిన ఎంతోమంది ప్రొఫెషనల్ సింగర్లుగా మారారని తెలిపారు. ప్రతి ఒక్కరిలోని ప్రతిభను వెలికి తీసి మధురమైన గీతాల ద్వారా వారికి గుర్తింపు తేవడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఆనాడు సినీ పరిశ్రమలో ఎందరో మేధావులు కలమ్మ తల్లి ముద్దు బిడ్డలుగా ఎన్నో సంగీత సాహిత్య మధుర గొంతుకలను అద్భుతాలుగా ఆవిష్కరించారని అలాంటి ఆణిముత్యాలను వర్ధమాన గాయని గాయకులు ఎప్పటికీ మరువకూడదని వాటిని ప్రేక్షకులకు నిరంతరం అందిస్తూ ఉండాలని వారు సూచించారు. శ్రీ కళాసరస్వతి పీఠం ద్వారా నూతన గాయనీ గాయకులకు అవకాశాలు కల్పిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినసొంపుగా గీతాలను అందిస్తున్నందుకు తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈల కోకిలగా మన్ననలు అందుకున్న రోజా మధిర, సుస్వర గాన సరస్వతి కొమ్మినేని రత్న కుమారి, గాన సరస్వతి సినీ కథానాయకుడు నట భూషణ శోభన్ బాబు కోడలు రమణిహరి నిర్వహకులుగా వ్యవహరించారు.



సీఎం రేవంత్ రెడ్డి కి రాఖి కడుతున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

## తిరుపతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిది, ఆగస్టు 9 (నమస్తే ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ ఆధ్వర్యంలో నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినం సందర్భంగా తిరుపతి రెడ్డితో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు బసవేశ్వర్ అప్ప, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, మైనార్టీ నాయకులు ఇబ్రహీం, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లింగారెడ్డి గూడెం అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, జయప్రకాష్ నారాయణ, మాధవులు, రాజమోని జగదీశ్వర్ ముదిరాజ్, మంగ అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాఖీ కడుతున్న పిసిసి ప్రధాన కార్యదర్శి ఏ సదాలక్ష్మి

## రంగారెడ్డిలో కుండపోత వాన

### - రోడ్లు జలమయం.. - స్తంభించిన ట్రాఫిక్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 నమస్తే ఉదయం: నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. దీంతో జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ఎల్బీ నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, పెద్ద అంబర్పేట్, అబ్దులాపూర్మెట్, నాగోల్, దిల్ సుఖ్ నగర్, చైతన్యపురి, కొత్తపేట్, సరూర్నగర్, మీర్ పేట్ లలో భారీ వర్షం కురుస్తుంది. జీహెచ్ఎంసీలో కంట్రోల్ రూమ్, ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.



# సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయతకు నిదర్శనమే రక్షాబంధన్

### పురాణాల ప్రకారం శచిదేవి కారణంగా రక్షాబంధన్.
### రాజేంద్రనగర్ లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

రంగారెడ్డి, ఆగస్టు 9 ( నమస్తే ఉదయం) అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ఆత్మీయత, అనురాగాలను వ్యక్తపరుస్తూ ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ( రక్షాబంధన్ ) ఎంతటి కష్టకాలంలోనైనా ఇంటి ఆడపడుచులకు ఎల్లవేళలా అభయం ఉండే అన్నా తమ్ముళ్లకు అక్క చెల్లెల్లు ఎంతో ప్రేమగా రాఖీలు కట్టి తమ ప్రేమను వ్యక్తపరచుకుంటారు. సోదర సోదరీమణులు మధ్యలో ఉన్న బలమైన బంధాన్ని ప్రతి ఏడు సూచికగా గుర్తుచేసే ఏకైక పండుగ రాఖీ పండుగ. అక్క చెల్లెలు తమ తమ సోదరులకు రాఖీలు కడుతూ మిఠాయిలు తినిపిస్తూ రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలారదేవుపల్లి డివిజన్ లో రాఖీ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి వాడలో నూతన వస్త్రాలు ధరించిన అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు రాఖీలు కట్టుకొని ఎంతో వైభవంగా రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు. ప్రధానంగా బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్, బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ, లక్ష్మీ గూడ, మైలర్దేవపల్లి , పద్మశాలిపురం, కాటేదాన్ తదితర ప్రతి వాడలో పూర్తిగా పండుగ వాతావరణం నెలకొంది.

### పురాణాల ప్రకారం రాఖీ పండుగ.

ఇంద్రుడి భార్య అయిన శచి దేవి తన భర్తను కాపాడుకునేందుకు మహావిష్ణువుకు ధూది తో కూడిన దారాన్ని చేతి మణికట్టు కట్టి వేడుకోవడంతో మహావిష్ణు ఇంద్రుడిని కాపాడుతాడని అప్పటినుంచి రాఖీ పండుగ జరుపుకుంటారని పురాణాలు తెలుపుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే...... పురాణాల ప్రకారం అసురులకు దేవతలకు దాదాపు 12 సంవత్సరాల పాటు యుద్ధం జరిగిందని, ఆ సమయంలో ఇంద్రుని ఇంటిపై ఓ భయంకరమైన రాక్షసి దాడి చేసి ఆక్రమించుకుంటుంది. ఆ సమయంలో ఇంద్రుడి సతీమణి ( భార్య) శచిదేవి తనకు సహాయం చేయాలని మహావిష్ణువుని వేడుకుంటుంది. రాక్షసి బందీలో ఉన్న ఇంద్రునుని కాపాడడానికి బయలుదేరేముందు శచిదేవితో తన చేతి మణికట్టుకు పత్తితో తయారుచేసిన ఓ పవిత్రమైన దారాన్ని కట్టాలని విష్ణువు సూచిస్తాడు. అప్పుడు సచిదేవి కోరిక మేరకు విష్ణు దేవుడు ఆ రాక్షసిని అంతమొందిస్తాడు. తదనంతరం ఇంద్రుడు త్రిలోకాధిపత్యాన్ని పొందుతాడు. తన భర్త కోసం శచిదేవి మహావిష్ణువుకు పత్తితో కూడిన దారాన్ని కట్టినప్పటి నుంచి రాఖీ పండుగను జరుపుకుంటున్నారని పురాణాలు తెలుపుతున్నాయి.

### ప్రగతి కాలనీలో.....

మైలారదేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో రాఖీ పండుగ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. నమస్తే ఉదయం సీనియర్ రిపోర్టర్( మేనేజింగ్ పార్ట్నర్ ) కోట్ల చంద్రకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తన అక్క చెల్లెలు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి కుటుంబ సభ్యులందరు ఆనందంగా జరుపుకోగా... తన కూతుర్లైన కోట్ల సాత్విక, కోట్ల దీక్ష, కోట్ల రుత్వికలు తన సోదరుడైన కోట్ల వన్స్ కి రాఖీలు కట్టే రక్షాబంధన్ వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.




సీనియర్ రిపోర్టర్ కోట్ల చంద్రకాంత్ కు రాఖీలు కడుతున్న అక్క విమల, చెల్లి లత.









సోదరుడు వన్స్ కు రాఖీలు కడుతున్న కోట్ల సాత్విక, కోట్ల దీక్ష శ్రీ కోట్ల రుత్వికి.



తన సోదరుడికి రాఖీ కడుతున్న కోట్ల మౌనిక

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733